# మాజికల్ మునిపల్లెతో ముఖాముఖి

(కేంద్రసాహిత్య ఎకాడమీ పురస్కార కథలు)

## అస్తిత్వనదం ఆవలి తీరాన



మునిపల్లె రాజు

# మాజికల్ మునిపల్లెతో ముఖాముఖి

## (2006 కేంద్ర సాహిత్య అకాడమీ

## అవార్డు గ్రహీత కథలు)

కణ్వస గ్రంథమాల

హైదరాబాద్

# MAGICAL MUNIPALLETHO MUKHAAMUKHI

**Munipalle Raju**

**(Sahitya Akademi Awardee Short Stories of 2006)**

**© Munipalle Raju - 2012**

**First Edition - Sep 2012**

Price: ₹ 250/-

For Copies:
**MUNIPALLE RAJU**
A-30/1A (AFOCHS)
Sainikpuri, Secunderabad - 500 094
Ph : 040 - 27113618
Mobile : 9346323922
&
**Navodaya Book House**
Opp. Aryasamaj Mandir
Kachiguda, Hyderabad - 500 027
Ph : 040-2465 2387

**Cover Design**
Ramana G.V.

**Printed at**
Prajasakti Daily Printing Press,
M.H.Bhavan, Plot No. 21/1,
Azamabad Industrial Area,
Near RTC Kalyanamandapam, Hyderabad
Ph: 27665420

# ఈ సంపుటిలో


ఈ ప్రస్తావన ప్రకాశకులది ........................................ 7
ప్రచురణకర్తల మాట ........................................ 8
కథకుడి వివరణ (శ్రుతి నీ తల్లి లయ నీ తండ్రి) ........................ 10
ప్రేమతో... కృతజ్ఞతలతో... ........................................ 12
తమ్ముడి కథలు ........................................ 13
నా తొలి రచనలో నేను ........................................ 17
రాడార్ నుండి రోదసిలో నౌకదాకా ........................................ 24
నా బాల్యం ........................................ 30
నిశ్శబ్దం ఒక పదం కాదు ........................................ 35
అదృష్ట దేవత ........................................ 40
వేరేలోకపు స్వగతాల్లో........................................ 49
నైమిశారణ్యంలో సత్రయాగం........................................ 56
నిష్క్రమణ ద్వారం ........................................ 67
సప్తతి మహోత్సవం........................................ 75
నా ఇంటర్వ్యూ పోయింది ........................................ 88
చేనేత చిత్రం ........................................ 101
ధర్మఛత్రం........................................ 108
అస్తిత్వనదం ఆవలి తీరాన........................................ 112
ఒక బాకీ తీరలేదు........................................ 122
మహాబోధి ఛాయలో ........................................ 132
ఇద్దరు పిల్లలు........................................ 146
పూజారి (పెద్ద కథ)........................................ 152

వీరకుంకుమ .................................................. 245
పాముకాటు .................................................. 263
ఉద్యోగ విరమణ .................................................. 273
తిరుగు ప్రయాణం.................................................. 292
విప్లవవాది.................................................. 300
ఒక లవ్‌స్టోరీ రాసిపెట్టండి సార్.................................................. 307
నెత్తురుకన్నా చిక్కనిది .................................................. 320
దివ్యజ్యోతి .................................................. 326
దంపతులు .................................................. 333
అంతా విషాదాంతం కాదు.................................................. 361
అమావాస్య.. పున్నమి .................................................. 369
కల్లోల గౌతమి చిట్టి ఆభరణం.................................................. 382
వీరులూ – వారసులూ .................................................. 387
దివోస్వప్నాలతో ముఖాముఖి.................................................. 422

## అనుబంధం

కథలఋషి మునిపల్లెరాజు గారు (మధురాంతకం రాజారాం) ........... 439
కథా ఋషులు ఒకరిద్దరిలో ఒకరు శ్రీ మునిపల్లె రాజు (శ్రీవిహారి)...... 448
మాజిక్ రియలిజమ్ కథలు (డా॥ తుర్లపాటి రాజేశ్వరి) .................. 452
కథకుల కథకుడు మునిపల్లె (పురాణం శ్రీనివాస శాస్త్రి) ................ 463
దివోస్వప్నాలతో ముఖాముఖి (అఫ్సర్) ...................................... 466
అన్ని పరిధులను దాటి....... (వాడ్రేవు చినవీరభద్రుడు)................. 469

# ఈ ప్రస్తావన - ప్రకాశకులది

**(Quest for Creativity)**

కథ చిన్నదైనా పెద్దదైనా దానికి ప్రాణచైతన్యం చేకూర్చగల స్వాప్నిక రచయితల్లో విశిష్టులైన శ్రీ మునిపల్లె రాజు గారి చతుర్థకథాసంపుటి యిది. మౌలికంగా పాశ్చాత్య జన్యమైనది కథానిక ప్రక్రియ. దానికి భారతీయాత్మను జోడించి, ఈ యుగపు అస్తిత్వవాద తాత్విక ధోరణిలో వెలువరించిన కొన్ని మాజికల్ రియలిజం కథలివి. ఈ కథల ద్వారా శ్రీ మునిపల్లె రాజు గారికి మన వాఙ్మయంలో ఒక ప్రత్యేక స్థానం ఉన్నదని పలువురు సాహితీవేత్తలు యిదివరలో ఉద్ఘాటించి వున్నారు.

అట్టి సాహితీవేత్తలైన - శ్రీ విహారిగారి ప్రశంసాపత్రం, కీ.శే. మధురాంతకం రాజారాంగారి మిత్రవాక్యం ఈ సంపుటికి ముందు మాటలు, ఆశీస్సులు, ఆప్తవచనాలు.

లయాన్వితమైన శైలిలో శిల్పకల్పనాద్భుతాలతో వున్న మాజికల్ రియలిజం ధోరణి నూతన కథలకు తోడుగా వారి నాలుగు ప్రసిద్ధ కథలను గూడా ఇందులో జోడించాము. ఇది అనేకమంది అభిమానుల అభిలాషను శిరసావహించటానికే.

The foundations of man are not in matter but in spirit - అనే ప్రాథమిక భారతీయ సంప్రదాయానికి నివాళిగా వెలుగుచూస్తున్న ఈ కథా సంపుటిని గూడా విజ్ఞులైన పాఠకులాదరిస్తారని మా విశ్వాసం.

క్రిస్మస్ 2012
హైదరాబాద్.

**కణ్వస గ్రంథమాల**
**ప్రచురణకర్తలు**

# 1

# నిశ్శబ్దం ఒక పదం కాదు

నిశ్శబ్దం ఒక శాంతి. నిశ్శబ్దం ఒక వరం. నిశ్శబ్దం నీలాకాశపు వైశాల్యం. నిశ్శబ్దం ఒక లతాగుల్మాల లోయ పుష్ప సౌందర్యం.

❖ ❖ ❖

తను పడుకొనే గది కిటికీ తలుపులు తెరిస్తే, రాములవారి గుడి శిఖర దర్శనమవుతుంది– రావుగారికి. ఒక హృదయ నమస్కారం. మసక చీకటి. వేకువ తులశి. నిశ్శబ్దం ఆధ్యాత్మిక ఇంద్రధనుర్వలయం.

నెమ్మదిగా నడిచి మధ్యహాలులో లైట్ స్విచ్చివేసి పూజా గదిలో సాయిబాబా పటం ముందు ఒక అగరుబత్తీ వెలిగిస్తారు. కాకడా హారతి. "నేనుండగా నీకు సంచిత కర్మ గురించిన భయమెందుకు భాయీ?"

తిరిగి వచ్చి రాగి చెంబులో చల్లని నీరు మూడు గుక్కలే తాగి భక్తి గీతాలకై రేడియో ఆన్ చేస్తారు. మంద్ర నిశ్శబ్దం. మనోనేత్రం. మహాశాంతి.

పది నిమిషాలలోపే పాలవ్యాన్ గంట, రెండు లీటర్లకు టోకెన్లు.

ఇంకో రెండు నిమిషాల్లో కాలనీ మొదటి ఎవెన్యూలో నివసించే మేజర్ కిషన్‌లాల్ గారి తండ్రి రామలాల్ మిశ్రా గారి హిందీ సంబోధన.

'రావ్ సాహెబ్–– మై ఆయా హూ'

తెల్లకాన్వాస్ షూ. ప్రభాత ఫేరీ లాంటి కాలనీ పరిభ్రమణ. మూడు కిలోమీటర్లు.

మిశ్రాగారికి భార్యా వియోగం, కోడలితో కొన్ని సమస్యలు. నిశ్శబ్ద ఉషఃకల్యాణ లావణ్యంలో ఒక ఆక్రందన పరిభాష.

తిరిగివచ్చి కాలకృత్యాలు, చన్నీటి స్నానం, రెండు ఇడ్లీలు, ఒక తేనీరు కప్పు.

బయట వేచివున్న నలుగురైదుగురికి హోమియోపతి మందులు.

మిశ్రాగారి నిద్రలేమికి మదర్‌టించర్. పరమశివంగారి వేలి మీద వార్ట్‌కు తూజా.

నారాయణ కూతురికి స్వల్ప అజీర్ణం – నక్స్‌వామికా.

పల్సడిల్లా ఇదివరకు ఇచ్చారండీ కమల.

ఇచ్చాం. ఇప్పుడు పొటెన్సీ మారుస్తున్నాం.

మంచి మందు.

"ఎందుకొచ్చిన తామరతంపర. రామా క్రిష్ణా అంటూ కూచోక" రావుగారు వినలేదు.

## 2

నిశ్శబ్దం ఊడలు దిగిన మహావృక్షం. నిశ్శబ్దం నిష్క్రమణద్వారం.

కాలం – మలుపులో పొంచివున్న కృద్ధసర్పం.

ఆ ఉదయం –

పాలవాన్ గంట, ఒకటి, రెండు, మూడుసార్లు. "దూద్".... "పాలు... సార్"

పై నుంచి పెద్దకొడుకు దిగి వచ్చి పాల సీసాలు అందుకొన్నాడు. నాన్నగారు బద్దకించరే. ఐదు నిమిషాలు.

మిశ్రాగారి పిలుపు. "రావ్ సాబ్... రావ్ సాబ్"... తబీయత్ ఠీక్ నహీ క్యా?"

అచ్చా... అచ్చా.

"అమ్మా–నాన్నగారు లేవలేదా? గదిలో కనబడరేం?"

"ధనుర్మాసం. గుళ్ళోకి వెళ్లారేమో నాయనా"

హోమియో తీపి మాత్రల కోసం వేచివున్నవారు వెళ్లిపోయారు. మిశ్రాజీ మళ్లీ వచ్చి తిరిగిపోయారు. గుడి ద్వారాలు మూసివేశారు. మనమడూ, మనవరాలు కాన్వెంట్‌కు వెళ్ళే హడావిడి. ఇవ్వాళ వైట్‌షూ, పాలిష్ అయిపోయిందని ముందుగా చెప్పరా? టిఫిన్ డబ్బాలు ఎక్కడ దాచారర్రా?

పిల్లలు వెళ్లిపోయాక మహా ప్రశాంతి... ఆ అత్యాధునిక గృహంలో

కొడుక్కు అనుమానం వేసింది. కోడలు వచ్చింది. చెప్పులిక్కడే వున్నాయే. రాగి చెంబు నీళ్ళూ తరగలేదు. దుప్పటి మడిచి వుంది. రాత్రి ఈ మంచం మీద పడుకోలేదే. కిటికీ మూసేవుంది. సాయిబాబాకు హారతి అగరబత్తి లేదు. రేడియో మూగగానే వుంది.

"చిన్నపాపకు ఫోను చేసి చూడు". నోనో రాలేదు. ఏమిటా కంగారుగా మాట?

కోడలు తెలివిగలది.

ఉత్తరాలు చూడండి.

కొత్తవేమీ లేవు. పాతవి ఇనుప తీగెకు తగిలించేవున్నాయ్. ఆయన బ్యాంక్ పాస్ బుక్– డ్రాయర్లొ పెట్టుకొంటారు. చూడండ్రా.

"అక్కడే వుంది"

బావగారికి టెలిగ్రాం. బాబాయికి టెలిగ్రాం.

స్కూటర్ మీద ఆస్పత్రిదాకా వెళ్లి రారా– తమ్ముడికి పురమాయింపు.

నలుగురి నోట్లో పడితే నామరదా. ఊరికెళ్లారని చెప్పండి.

ఎప్పుడొస్తారో?

"పదిరోజులు"

కొడుకు తలపట్టుకొన్నాడు.

"అమ్మా, ఏమిటి మొన్న నాన్నగారూ, నువ్వూ వాదించుకొంటున్నారు?"

"పిల్లలు టి.వి. చూసి ఆలస్యంగా నిద్రపోయారు. రేడియో ఆపుచేయమన్నందుకు కోపం".

"ఆ మాత్రం ఆయనకు తెలుసుగదా. అంత పెద్ద వాదనెందుకమ్మా"

"మనసులో ఏముందో తెలీదు. అక్కతో గూడా చికాకుగా మాట్లాడుతున్నారు. ఎప్పుడూ తన వాళ్ళ గొడవే. ఇంట్లో సంగతి చిన్న మెత్తు పట్టదు"

"అక్కయ్య మాత్రం అట్లా మీద మీదకు పోయి అంత పరుషంగా ఎందుకు మాటలనాలి. ఎవరికైనా ఆత్మగౌరవం వుంటుంది. ఇంట్లో సంగతులు ఆయన చెయ్యాల్సిన వేమున్నెయని?"

"దాని పిల్లకు లెక్కలు రాలేదని దాని ఆవేదన, ఈయనగారు సుమతీ శతకం పద్యాలు అప్పజెప్పమని గొడవ. ఎవరికైనా విసుగు వస్తుంది.."

"ఇంత మాత్రానికే…?"

"నాయనా – వాళ్ళనీ వీళ్ళనీ అంటావెందుకు? నువ్వు చేసిన ఘనకార్యం ఏమిటి?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2086**

* * *